# నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర.శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు..

**పాములపాడు**
**జనవరి 2 (రిపబ్లిక్ న్యూస్):-**
పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు అల్లూరు టిడిపి కార్యాలయంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు శాలువాలు కప్పి, పుష్పగుచ్చం, జ్ఞాపికలు చేతికి అందించి, నూతన సంవత్సరం-2025 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాగు నీటి సంఘం డీసీ వైస్ ప్రెసిడెంట్- అల్ఫ్రెడ్, మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, మాజీ ఎంపీటీసీ- శివకుమార్, గాండ్ల భాస్కర్, గాండ్ల శేషి రెడ్డి, గాండ్ల



రాజేష్, గాండ్ల ప్రసాద్,బోనపల్లె వినయ్,మద్దూరు ప్రసాద్, నులక చంద్ర, నులక యువరాజు, నులక నాగరాజు, చిన్నస్వామి, ఆచారి, నాగేశ్వరావు నాయక్, జనసేన శేష, కుటుంబరావు గౌడ్, చిరంజీవి గౌడ్, అలి భాష, రత్నాకర్, ఎగ్గొని రాముడు, ఎంపీటీసీ బోనాల.నాగలక్ష్మమ్మ, మరియు నాయకులు గూడెం మణిరాజు, బోనాల భాస్కర్, నులక స్వామన్న వాదం చిన్న శ్యామ్, మల్లెపోగు నాగరాజు, ఆర్.రామయ్య, ఎం.చిన్న, బిడుగు వెంకటరమణ, బోనాల రాజ్ కుమార్, మల్లెపోగు.శరత్ గుండెపోగు నరేష్, గుండెపోగు సుధీర్, రాజు నాయక్, మద్దిలేటి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పాములపాడు ఎస్ఐ-కే.సురేష్ బాబు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన

### మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరి ప్రసాద్ యాదవ్.

పాములపాడు జనవరి 2 (రిపబ్లిక్ న్యూస్):- మండల కేంద్రమైన పాములపాడులోని, పోలీస్ స్టేషన్లో ఎస్సై- కే.సురేష్ బాబు కు మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ %డ% టిడిపి మండల నాయకుడు జి.హరిప్రసాద్ యాదవ్, కార్యకర్త జి.రాజు లు నూతన సంవత్సరం-2025 శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై- కే.సురేష్ బాబు కు మిట్టకందాల మాజీ సర్పంచ్- జి.హరిప్రసాద్ యాదవ్ నూతన సంవత్సరం తీపి గుర్తులుగా పండ్లు, స్వీట్స ఇచ్చి, ఈ సంవత్సరం అందరూ బాగుండాలని, అందులో మనం ఉండాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ కోరుకున్నారు.



# రాష్ట్ర క్రికెట్ లో విజేతలకు అభినందన తెలిపిన కలెక్టర్




**ప్రజా రిపబ్లిక్ కర్నూలు స్పోర్ట్స్ :**స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇటీవల అమలాపురంలో జరిగిన అండర్ -14 బాలుర క్రికెట్ టోర్నమెంట్ జిల్లా జట్టు రాష్ట్ర స్థాయి విజేతగా నిలిచింది. సందర్భంగా కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ శామ్యూల్ పాల్ నేతృత్వంలో క్రికెట్ విజేతలతో కలిసి జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష క్యాంప్ కార్యాలయంలో ఆయన అభినిండాలు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాష్ట్రస్థాయిలో కర్నూలు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన క్రీడాకారులను అభినందించారు.అలాగే పాట్నా లో జరగే జాతీయస్థాయి క్రికెట్ కు ఎంపికైన నలుగురు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ స్థాయి లో సత్తా చాటి జిల్లా పేరు ఇనుమడింపజేయాలని సుచిన్చారు, అదే విధంగా జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ కర్నూలు మరియు నంద్యాల జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీలు గిడ్డయ్య ,శ్రీనాథ్ గార్లను,జట్టు కోచ్ మేనేజర్లు గా వ్యవహరించిన శేఖర్, పాల్ సుధాకర్, రఫీక్,సుబ్రమణ్యం లను ప్రశంసించారు.అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జాతీయ స్థాయి క్రీడాకారులను కోచ్ మేనేజర్ లను జిల్లా విద్యాశాఖ అధికారి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అసిస్టెంట్ సెక్రటరీ లు పరమేష్, సుంకారావు క్రీడాకారుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పార్క్ కార్మికుల

# ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

ప్రజా రిపబ్లిక్ కర్నూలు:
2025 సంవత్సరంలో కర్నూలు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని కర్నూలు నగర పాలక సంస్థ అధికారులు తెలిపారు. కర్నూలు నగర పాలక సంస్థ ఉద్యనవనం కార్యాలయ ఆవరణలో నూతన సంవత్సర వేడుకలను అధికారులు మరియు ఇంజనీరింగ్ విభాగం పార్క్ కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేషన్ సుపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్ హాజరై నూతన సంవత్సర కేక్ ను కార్మికుల సమక్షంలో కట్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరాన్ని సుందరంగా ఉంచడంతో పాటు పూల మొక్కలను నగరవాసులకు అందుబాటులో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉద్యానశాఖ ఏడీ విజయలక్ష్మి మాట్లాడుతూ మొక్కలను కార్పోరేషన్ ఆధ్వర్యంలో పెంచి వాటిని పార్క్ లలో ఏర్పాటు చేస్తామన్నారు. ఇండ్లలో మొక్కలు ఏర్పాటు చేసుకునే వారికి ఎర్రమట్టి అందుబాటులో ఉంచేందుకు కృషి




చేస్తామన్నారు. అంతేకాకుండా కర్నూలు లో నూతనంగా ఉద్యనవన పార్కులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్.ఈ. రాజశేఖర్, యంఈలు శేషసాయి, సత్యనారాయణ, డీఈలు మనోహర్ రెడ్డి, శ్రీనివాసులు,ఏఈ నాగజ్యోతి ఉద్యానశాఖ ఏడీ విజయలక్ష్మి, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం పార్క్ కార్మికుల నాయకురాలు కే. జ్ఞానమ్మ, కార్మికులు నాగేశ్వరమ్మ అన్ని లక్ష్మీదేవి శివకుమార్ మురళి,బీ.ప్రకాష్ తదితరులుపెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాలలో విద్యార్థినిని లైంగికంగా వేధిస్తున్న

## లైబ్రేరియన్ మద్దిలేటిని కఠినంగా శిక్షించాలి

### ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా గర్ల్స్ కన్వీనర్ కే.సంయుక్త

ఎమ్మిగనూరు బనవాసి: ప్రతినిధి
జనవరి 2 ( రిపబ్లిక్ న్యూస్)
కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బనవాసి గురుకుల కళాశాలలో విద్యార్థినిపై లైంగిక దాడి చేసిన లైబ్రరీను కఠినంగా శిక్షించాలి. వ్యాయామ ఉపాధ్యాయురాలిని కూడా విధుల నుంచి తొలగించాలి. విద్యాబుద్ధులు నేర్పాల్సిన లైబ్రేరియన్ విద్యార్థినిలు పట్ల అసభ్యంగా ప్రవర్తించడం చాలా బాధాకరం. విద్యార్థినిపై లైంగిక దాడికి సహకరించిన ప్రిన్సిపల్ ని కూడా శిక్షించాలి. చదువుకోవడం కోసమని విద్యార్థిని లైబ్రరీకి వస్తే చదువుకునే సమయంలో లైంగికంగా వేధించడం చాలా



దుర్మార్గమైన చర్య. రోజురోజుకీ విద్యార్థినీలకు రక్షణ లేకుండా రాష్ట్రంలో పరిస్థితులు నెలకొంటున్నాయి. మనం చూసాం ఈ మధ్య కాలంలోనే విశాఖపట్నం లా విద్యార్థినిపై , నందికొట్కూరులో సంఘటనలు , ఇలా చాలా ప్రదేశాల్లో విద్యార్థినీలకు రక్షణ లేకుండా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థినీయులపై లైంగిక దాడులు జరుగుతున్న కఠిన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం. హెూం మంత్రి మహిళ కానీ విద్యార్థినీయులపై అఘాయిత్యాలు జరిగినప్పుడు మాత్రం నిందితులను శిక్షించడంలో బాధితులకు న్యాయం చేయడం లేదు. మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు రక్షణ రాష్ట్రంలో బాగా ఉందని చెబుతారు కానీ రోజు రోజుకి మహిళలకు రక్షణ కరువైపోతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థినీలపై లైంగిక దాడులు అఘైత్యాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని కోరుకుంటున్నాను.



# పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి

**ప్రజా రిపబ్లిక్ కర్నూలు:**
కర్నూల్ మద్దూర్ నగర్ నందు గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని పరిశీలించిన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఈ రోజు అనగా మద్దూర్ నగర్ నందు



గల పట్టణ నిరాశ్రయుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. కార్యాలయాలకు సంబందించిన రిజిస్టర్ లను పరిశీలించి అక్కడి సౌకర్యాలు, పరిశుభ్రతను పరిశీలించారు.అక్కడి వారిని అడిగి వారికీ అందించే భోజన వసతి సదుపాయలను గురించి తెలుసు కొని సంతృప్తి వక్తం చేసారు. కార్యక్రమంలో న్యాయ వాది రాంపుల్లయ్య తదితరులు పాల్గొనారు.

# కర్నూలు రేంజ్ డిఐజి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కర్నూల్ జిల్లా ఎస్పీ



**ప్రజా రిపబ్లిక్ కర్నూలు:**
2025 నూతన సంవత్సరం సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ గారిని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపియస్ గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# కర్నూలు రేంజ్ డిఐజికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నంద్యాల జిల్లా ఎస్పీ





నంద్యాల క్రైం, జనవరి 2, (రిపబ్లిక్ న్యూస్): 2025 నూతన సంవత్సరం సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా గురువారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు పాల్గొన్నారు.

## వైయస్ఆర్సీపీ విద్యార్థి విభాగం 2025

# నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ

ప్రజా రిపబ్లిక్ కర్నూలు.:
వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం కర్నూలు జిల్లా సంబంధించి నూతన క్యాలెండర్లను కర్నూలు జిల్లా 'వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ఎస్వీ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు,కర్నూలు జిల్లా 'వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు రెడ్డిపోగు ప్రశాంత్' మరియు విద్యార్థి భాగం జిల్లా 'ఉపాధ్యక్షులు మణి రెడ్డి' ఆధ్వర్యంలో 2025 సంవత్సర నూతన క్యాలెండర్లను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ షరీఫ్



మరియు బీసీ విభాగ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర నాయుడు, కిషన్, సలీమ్, భాష, లాజర్, కంటు, పరశురామ్, వనేష్ శ్రీకాంత్, ఆనంద రెడ్డి, తిమ్మప్ప, బండి మెట్ట మధు మరియు రాయలసీమ



యూనివర్సిటీ విద్యార్థి నాయకులు మరియు వైఎస్ఆర్సీపీ పార్టీ సీనియర్ నాయకులు మరియు ఎస్వీ యూత్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

